
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 28 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-


## ఏపీ రాజ్యసభ స్థానానికి
# అభ్యర్థి ఖరారు

బీజేపీ నేత, భీమవరానికి చెందిన పాక వెంకటసత్యనారాయణ ఎంపిక

విజయసాయిరెడ్డి రాజీనామాతో ఈ సీటు ఖాళీ అయిన సంగతి తెలిసిందే

తొలుత తమిళనాడు బీజేపీ మాజీ చీఫ్ అన్నామలైకు అవకాశం దక్కవచ్చనే ప్రచారం



అంకుశం ప్రత్యేక ప్రతినిధి **అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఖరారు అయ్యారు. బీజేపీ నేత, భీమవరానికి చెందిన పాక వెంకటసత్యనారాయణను ఎంపిక చేసింది ఆ పార్టీ. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. కూటమి అభ్యర్థిగా రేపు ఆయన నామినేషన్ వేయబోతునున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఈ సీటు ఖాళీ అయిన సంగతి తెలిసిందే. తొలుత తమిళనాడు బీజేపీ మాజీ చీఫ్ అన్నామలైకు అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరిగింది. చివరకు ఏపీ నేతకే ఆ అవకాశం దక్కింది. ప్రస్తుతం ఏపీ బీజేపీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా ఉన్నారు పాక వెంకటసత్యనారాయణ.

## సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా
# తెలుగోళ్లు, భారతీయులే

- స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు
- "అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా
- ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది
- ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది.
- భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారు..




అంకుశం ప్రత్యేక ప్రతినిధి **అమరావతి**

హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యోగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా - మిగతా3లో



## ప్రభుత్వ అరాచకాలను
# మరింతగా ఎండగడతాం

తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనే

సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదే

అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభ కు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపో తుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా - మిగతా3లో

## మార్చి నాటికి బందరు ఫిషింగ్
# హార్బర్ నిర్మాణం పూర్తి

అంకుశం ప్రత్యేక ప్రతినిధి మచిలీపట్నం

2026, మార్చి నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి..ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితిని వరుసగా రెండో సారి పొడిగించామని ఆయన తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో



దాదాపు రూ.422 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ హార్బర్ పనులు దాదాపు 57 శాతం పూర్తయ్యాయని వివరించారు. కానీ కొన్ని కీలకమైన పనుల్లో - మిగతా3లో

## ఆర్డిటి కోసం ఐక్యంగా
# పోరాడుదాం




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి

అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష కమిటీ

ఆర్డిటికీ తోడుగా ఉంటాం

వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అందరం కలిసి ఆర్డిటిని కాపాడుకుందాం

సిపిఎం రాంభూపాల్ షకీల్ షఫీచైర్మన్ మచ్చా రామలింగారెడ్డి డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి మేయర్ వసీం




**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 28**

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి కోసం ఐక్యంగా అందరూ కలసిపోరాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు చొరవ చూపి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డిటి కార్యక్రమాలు కొనసాగే విధంగా చూడాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి కోరారు ఫెర్రర్ కుటుంబం జిల్లాలో బడుగులు దళిత వర్గాల అభివృద్ధి కోసం అన్ని వర్గాల సంక్షేమం కోసం విద్యా వైద్య క్రీడారంగాల్లో విశేషంగా కృషి చేసిందని అటువంటి సమస్త కు విదేశీ నిధులు రాకుండా కేంద్రం - మిగతా2లో




# ఆర్డిటి కోసం ఐక్యంగా పోరాడుదాం






-మొదటిపేజీ తరువాయి

నిర్ణయం తీసుకోవడం మంచి నిర్ణయం కాదని పునరాలోచించాలని వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు ఎక్కడో లోపం జరిగిందని ప్రభుత్వంతో మాట్లాడుతామని ఇప్పటికే మంత్రులతో మాట్లాడేమని భవిష్యత్తులో అందరితో మాట్లాడి ఆర్డిటికీ న్యాయం జరిగే విధంగా అవే సంస్థ కృషి చేస్తుందని ఆర్డిటి కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు సభ అధ్యక్షులు నిర్వాహకులు షకీల్ షఫీ మాట్లాడుతూ ఫెర్రర్ కుటుంబం జిల్లాకు చేసిన సేవలు వెలకట్టలేనివని అటువంటి ఉత్తమైనటువంటి సమస్త ఇప్పుడు కష్టాల్లో ఉండడం బాధ కలిగిస్తుందని అందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్ని రాజకీయ పార్టీలు ఈ సమావేశానికి విచ్చేసినందుకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఇదే విధంగా ఐకమత్యంగా ఆర్డిటికీ అండగా ఉంటూ మనందరం కలిసి పోరాడాలని షకీల్ షఫీ అన్నారు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆర్డిటికీ అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని ఆర్డిటి సంస్థ చేసిన సేవలు అందరికీ తెలిసినవే అని అటువంటి సమస్త పై ఈ విధంగా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం కాదని భవిష్యత్తులో జరిగే అన్ని పోరాటాలకు సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని రాంభూపాల్ ప్రకటించారు మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఇది పేదల సమస్తాన్ని పేదల సమస్త కి అందరూ తోడుగా ఉంటూ ఈ కష్ట సమయంలో మన జిల్లా అభివృద్ధి కావాలంటే ఆర్డిటి సంస్థలు సేవలు అవసరమని ప్రతి ఒక్కరు గుర్తించాలని కులాలకు మతాలకు అతీతంగా అందరూ కలిసి






పోరాటం చేసి ఆర్డిటిని కాపాడుకోవాలని అందుకు వర్కింగ్ జర్నలిస్టుల తరఫున అన్ని విధాల సహకారం ఉంటుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు

షకీల్ షఫీ %జజజ% ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగింది

సేవ్ ఆర్డిటి ఫెర్రర్ కుటుంబానికి అండగా అంటూ పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు జర్నలిస్టులు విద్యార్థి యువజన సంఘాలు పాల్గొన్నాయిఅనంత పట్టణంలో హాజరైన ప్రజాప్రతినిధులు మత పెద్దలు అన్ని పార్టీల నాయకులు వైకుంట ప్రభాకర్ చౌదరి మాజీ ఎమ్మెల్యే మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వసీం మేయర్ , డిప్యూటీ మేయర్ వాసంతి కోగటం విజయభాస్కర్ రెడ్డి కార్పొరేటర్లు రామ్ తుల్లా %జూవీ% పార్టీ తరఫున రాంభూపాల్ వలి మాజీ మేయర్ శ్రీమతి స్వరూప పట్టణ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు మురళి అనంతపురం అనిల్ కుమార్ రెడ్డిఅనంతపట్టణ లోని మసీదు ముటవల్లిలు ,ఇమాములు ప్రజా సంఘాలు నాయకులు ఇమామ్ లెక్చరర్ రంతుల్లా పెయింటర్ బాషా , తెలుగుదేశం నాయకులు బుగ్గయ్య చౌదరి , ప్రముఖ అడ్వకేట్లు రెహమాన్ ఇసాక్ రఫీ




, వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ రిజ్వాన్ పామిడి బి.కె. రహీం మరియూ జాకిర్ హాజరయ్యారు

మంగళవారం ఉదయం 11 గంటలకు సేవ్ ఆర్డిటి కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసుకొని రాష్ట్ర గవర్నర్ ని ముఖ్యమంత్రి గారికి కలిసి ఆర్డిటి సేవలను కొనసాగించాలని మనవి చేయడానికి నిర్ణయించారు. సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది మచ్చా రామలింగారెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సై షకీల్ షఫీ ప్రభాకర్ చౌదరి ఇతర సభ్యులు ఆమోదించారు

# ఏపీ బీజేపీకి కొత్త ఛీఫ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర



నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంద్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

## తెలుగు రాష్ట్రాల్లో జియో ఎయిర్ ఫైబర్ జోరు

**హైదరాబాద్:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జియో ఎయిర్ ఫైబర్ సేవల ద్వారా 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగంలో జియో తన ఆధిపత్యాన్ని మరింత బల పరుచుకుంది. భారత టెలికాం నియంత్రణ సంస్థ ఫిబ్రవరి 2025కి విడుదల చేసిన తాజా డేటా ప్రకారం.. జియో తెలుగు రాష్ట్రాల్లో 5జీ ఎఫ్‌డబ్ల్యుఏ విభాగంలో అత్యధిక మార్కెట్ షేర్‌ను సంపాదించింది. ఈ గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్(తెలంగాణ, ఆంధ్రప్రదేశ్)లో జియో ఎయిర్‌ఫైబర్ యాక్టివ్ సబ్‌స్క్రైబర్‌లు 2025 జనవరిలో 4,27,439 ఉండగా ఫిబ్రవరిలో 4,58,372 మందికి పెరిగారు. భారతీ ఎయిర్‌టెల్ సబ్‌స్క్రైబర్‌లు ఫిబ్రవరిలో 95,164 మంది మాత్రమే ఉన్నారు. అంటే.. 84% మార్కెట్ వాటా, అద్భుతమైన పనితీరుతో ఈ విభాగంలో జియో తన పోటీదారుల కంటే 5 రెట్లు ఎక్కువగా సబ్‌స్క్రైబర్ బేస్‌ను సంపాదించుకుంది. తన 5జీ మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయడం, అందుబాటులో ఉన్న ప్లాన్లను అందించడం.. సులభమైన కస్టమర్ అనుభవాన్ని కల్పించడం ద్వారా జియో ఈ విజయాన్ని సొంతం చేసుకుంది.

## కేసీఆర్ అబద్ధాలు చెప్పడంలో దిట్ట

**హైదరాబాద్:** తెలంగాణ విధ్వంసానికి మొదటి ముద్దాయి కేసీఆర్ అని బీజేఎప్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అబద్ధాలు చెప్పడంలో దిట్టని, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలపై చర్చకు వస్తారా? అని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. ఎల్కతుర్తి సభలో సెటైర్లు వేశారు మహేశ్వర్ రెడ్డి. కొండంత రాగం తీసి.. దిక్కుమాలిని పాట పాడినట్లు ఉంది బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని ఎద్దేవా చేశారు. 'తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజ్ ఇవ్వలేదని నిందించారు. బీబీ నగర్ లో ఎయిమ్స్ ఎవరిచ్చారు?, కేసీఆర్ పదేళ్లపాటు మావోయిస్టులను చర్చలకు ఎందుకు పిలవలేదు. అధికారం పోయాక మావోయిస్టులు గుర్తుకు వచ్చారా?, మావోయిస్టులను వెనకేసుకురావడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. గతంలో చర్చలు జరిపినప్పుడు ఏమైంది?, మావోయిస్టులకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు' అని ధ్వజమెత్తారు.

**కేసీఆర్ పగటి కలలు కంటున్నారు..**

మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు.

## సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే

-మొదటిపేజీ తరువాయి

తెలుగోళ్లు, భారతీయులే. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారు. త్వరలో అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. మన పిల్లలు ప్రపంచస్థాయి సేవలు అందించే స్థాయికి ఎదగాలి. వాట్సప్ సేవ ద్వారా ప్రజలకు పరిపాలన, ప్రభుత్వ సర్వీసులు దగ్గర చేశాం. వాట్సప్ ద్వారా వెయ్యి రకాల సేవలు అందిస్తున్నాం. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047కి మార్గసూచి రూపొందిస్తున్నాం. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. త్వరలోనే అగ్రగామిగా నిలబడుతుంది. ఉగ్రదాడులు భారత్‌ను ఏమీ చేయలేవు. వారికి తగిన బుద్ధి చెబుతాం. సంఘటితంగా ఉండి దేశాన్ని రక్షించుకునే శక్తి మనకుంది.

**అమరావతిలో 5 లక్షల మంది విద్యార్థులు చదవాలి**

డ్రోన్ సేవలను అందుబాటులోకి తెస్తున్నాం. ప్రభుత్వ సేవలను ఒకే తాటిమీదకి తెస్తున్నాం. రియల్ టైం డేటాతో సమస్యలకు రియల్ టైం పరిష్కారాలు చూపిస్తున్నాం. పీ4 ద్వారా పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నాం. 20శాతం సంపన్నులు 20శాతం పేదవారిని పైకి తీసుకురావాలి. ఒకప్పుడు జన్మభూమి కోసం చాలా మంది అలా పని చేశారు. ఇప్పుడు మార్గదర్శి, బంగారు కుటుంబం కోసం కలిసి రావాలి. కొత్తగా ఆలోచించడం ద్వారా యువత విజయం సాధించాలి. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తయారు చేయాలి. అమరావతిలో 5 లక్షల మంది విద్యార్థులు చదవాలి. విట్‌లో 50 వేల మంది విద్యార్థులు ఉండాలి. కేవలం ఏపీ విద్యార్థులే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల విద్యార్థులు ఉండాలి. అమరావతిలో 30శాతం పచ్చదనం, నీరుతో నిండి ఉంటుంది. ఇప్పుడున్న వర్సిటీలతోపాటు మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు వస్తున్నాయి.

**మే 2న ఏపీకి ప్రధాని..**

మే 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని, ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది" అని చంద్రబాబు అన్నారు

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**పాకాల:** తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పాకాల మండలం తోటపల్లి వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై వేగంగా వెళ్తోన్న ఓ కారు.. ముందున్న కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని సమీప ఆస్పత్రికి తరలించారు. మృతులను తమిళనాడులోని కృష్ణగిరి వాసులుగా గుర్తించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, దాదాపు 9 ఏళ్ల వయసున్న బాలుడు ఉన్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా భావిస్తున్నారు. ప్రమాద ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది.

## కూటమిలో కొలువుల జాతర

-మొదటిపేజీ తరువాయి

చిత్తూరు - అమాస రాజశేఖర్‌రెడ్డి (తెదేపా)
అనంతపురం - కేశవరెడ్డి (తెదేపా)
కర్నూలు - డి.విష్ణువర్ధన్‌రెడ్డి (తెదేపా)
కడప - బి.సూర్యనారాయణ రెడ్డి (తెదేపా)
డీసీఎంఎస్ ఛైర్మన్లు వీళ్లే..
శ్రీకాకుళం - అవినాష్ ఛౌదరి (తెదేపా)
విశాఖ - కొట్ని బాలాజీ (తెదేపా)
విజయనగరం - గొంప కృష్ణ (తెదేపా)
గుంటూరు - వడ్రాణం హరిబాబు (తెదేపా)
కృష్ణా - బండి రామకృష్ణ (జనసేన)
నెల్లూరు - గొనుగోడు నాగేశ్వరరావు (తెదేపా)
చిత్తూరు - సుబ్రమణ్యం నాయుడు (తెదేపా)
అనంతపురం - నెట్టెం వెంకటేశ్వర్లు (తెదేపా)
కర్నూలు - జి.నాగేశ్వరయాదవ్ (తెదేపా)
కడప - యర్రగుండ్ల. జయప్రకాశ్ (తెదేపా)

## మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి

-మొదటిపేజీ తరువాయి



జాప్యం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.3500 కోట్లతో ఈ తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ హార్బర్ పూర్తయిన అనంతరం ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హర్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని స్పష్టం చేశారు. ఆ క్రమంలోనే పోర్టులు,ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై తాము ప్రతీ నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు. ఇక సీ మౌత్ సమస్యను టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం.. అది మరో 45 రోజుల్లో వస్తోందన్నారు. ఆది వచ్చిన తర్వాత సీ మౌత్‌ను సైతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,బిసి జనార్ధన రెడ్డి,వాసంశెట్టి సుభాష్‌తోపాటు జిల్లాలకు చెందని ఎమ్మెల్యేల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, బిసి జనార్ధన రెడ్డి మాట్లాడుతూ.. మే 2వ తేదీన జరిగే అమరావతి నిర్మాణ పునఃప్రారంభ పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారన్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నాలు మూలాల నుండి ప్రజలు పెద్దఎత్తున ప్రధాని కార్యక్రమానికి తరలి రానున్నారన్నారు. కృష్ణా జిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రులు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజల రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. మహిళలు ముందుకు వచ్చి రాజధాని కోసం పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.గత సీఎం వైఎస్ జగన్.. వారిపై పోలీసులతో దారుణంగా దాడులు చేయించారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి రావడం శుభపరిణామని చెప్పారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి పునర్ నిర్మాణం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత పిలుపు నిచ్చారు.

# బీజేపీ మాటల్లో ధర్మం, చేతల్లో అధర్మం-మాజీ ఎమ్మెల్యే సత్తి





- తెలంగాణ లో హైడ్రాకు వ్యతిరేకం, అనపర్తిలో హైడ్రా లాంటి చర్యలకు మౌన సమ్మతి
- మాటలకే పరిమితి, కార్యాలు మౌన చట్టాలు... ఇదీ బీజేపీ తీరు
- దేశానికి రక్షణ ప్రధాని, పేదలకి పెనుప్రమాదం రాక్షసకృష్ణారెడ్డి.
- ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని కమీషన్ ఏజెంట్ గా అవతారమెట్టిన కాసులరామకృష్ణారెడ్డి
- బాధితుల చెంతకు రాకుండా, నవ్వుతూ పక్కదారి పట్టిన ఎమ్మెల్యే
- ఒక్కో కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేత
- బాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

-వైయస్ఆర్ సీపీ నేతలు వేణు,రాజా, సూర్య నారాయణరెడ్డి

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 28:** పెద్దలను కొట్టి పేదలకు పెట్టాలనేది ఒక ప్పటి మాట అయితే.. నేడు ప్రతి జిల్లాలోనూ పేదలను కొట్టి పెద్దలకు పెట్టు అనే విధంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దుయ్యబట్టారు. అరాచక పాలన సాగిస్తూ, ఎస్సీలను, బీసీలను అణగదొక్కుతూ, వారు బతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. దోమాడ గ్రామంలో అధికారులు నాలుగు రోజుల క్రితం పేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేశారు. ఇళ్లు కోల్పోయిన ఎనిమిది బాధిత కుటుంబాలను మాజీ మంత్రి వేణు, వైయస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్టీ అనపర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. తొలగించిన ఇళ్ల శిథిలాలను పరిశీలించారు. ఇళ్ల తొలగింపు ఏవిధంగా జరిగిందో బాధితులను అడిగి తెలుసుకున్నారు. వారికి వైయస్ఆర్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఒక్కో బాధిత కుటుంబానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి గారు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం సమకూర్చారు. ఈ మొత్తాన్ని ఆయా కుటుంబాలకు వేణు, రాజా చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ, దోమాడలో ఎస్సీ, శెట్టిబలిజ, నాయీ బ్రాహ్మణులు, చేనేత తదితర పేద కుటుంబాలను రోడ్డున పడేసి, వారి పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎస్సీలు, బీసీలు బతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారన్నారు. దోమాడలో కేవలం ఒక రియల్ ఎస్టేట్ వెం చర్ కోసం 70 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను అధి కారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి, కేవలం రియల్ ఎస్టేట్ కోసం పని చేస్తోందని దుయ్యబట్టారు. బాధితులకు ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా, వారికి చెప్పకుండా తెల్లవారుజామున ఇళ్లు కూల్చివేయడం హేయమన్నారు. ఒక దివ్యాంగురాలు బాత్రూములో ఉండగా బయటకు లాక్కుని వచ్చి మరీ ఇల్లు కూల్చేశారన్నారు. మే 7న పెళ్లి చేసుకునే వారి ఇల్లు, గుండె పేషెంట్ కుటుంబాల ఇల్లు కూల్చివేయడం అత్యంత దారుణమన్నారు. దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ స్పందించి, నిజనిర్ధారణ కమిటీ వేసి, విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పుడు బాధితులను పరామర్శించడం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకూ ప్రభుత్వం పైన, దౌర్జన్యం గా పని చేసిన అధికారులు పైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాలుగు రోజులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి బాధితులకు అండగా ఉండి, అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేయడం అభినందనీయమని వేణు అన్నారు.

జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఇళ్ల తొలగింపు ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రాంతానికి వెనుక ఉన్న ఆరెకరాల రియల్ ఎస్టేట్ వెంచర్ కోసమే ఈ ఇళ్లను తొలగించారనే విషయం అర్థమవుతోందన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు ఉంటున్న ఇల్లు కూడా ప్రొహిబిటెడ్ స్థలంలో ఉందని చెప్పారు. అమరావతి లో చంద్రబాబు ఐదెకరాల్లో, పిఠాపురంలో పవన్ కల్యాణ్ 10 ఎకరాల్లో ఇళ్లు కట్టుకోవచ్చుగానీ, 70 ఏళ్లుగా అక్కడే ఉంటున్న పేదలు పది గజాల్లో జీవించకూడదా అని ప్రశ్నించారు. వైయస్ఆర్ సీపీ తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డికి ఫోన్ చేసి, 'గతంలో మీరు చేసిన ఆరోపణ తేల్చండి' అని బెదిరించడం, పార్టీ కార్యకర్తలపై దాడులకు దిగడం వంటి వాటిపై పెట్టే దృష్టిని పేదల అభివృద్ధిపై పెట్టాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి హితవు పలికారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అనే పేరు తొలగించుకుని, తెలుగుదేశం రియల్ ఎస్టేట్ ప్రైవేటు లిమిటెడ్ అని పెట్టుకుంటే బాగుంటుందని" ఎద్దేవా చేశారు. అమరావతి నుంచి దోమాడ వరకూ ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి స్పందించి, బాధితులకు పరిహారం అందించి, న్యాయం చేయాలని రాజా కోరారు. బాధితులను కనీసం పరామర్శించరా..? మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశాలు లేకుండా అధికారులు ఈ దౌర్జన్యకాండ చేయరని ఆరోపించారు.

బీజేపీ ప్రధాని దేశ రక్షణకు యుద్ధం చేస్తూంటే, స్థానిక ఎమ్మెల్యే ఆయన ప్రయోజనం కోసం పేదల ఇళ్లు, ఆస్తులు నేలమట్టం చేయడానికి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 25న పెదపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే వచ్చారని, ఇప్పుడు పెదపూడిలో బళ్లమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చి కూడా బాధితుల వద్దకు కనీసంగా కూడా పరామర్శకు రాలేదని అన్నారు. తమ దీక్షను చూసి చిరునవ్వు నవ్వుకుంటూ రామేశ్వరం గ్రామం వెళ్లిపోయారని బాధితులు ఆవేదన చెందు తున్నారన్నారు. ఈ నెల 25న మండల పరిషత్ కార్యా లయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధితులు తన వద్దకు వచ్చి విషయం చెప్పలేదనడం సరికాదన్నారు. బాధితుల కష్టాల్లో ఉంటే వచ్చి పరామర్శించాలే తప్ప వారు మీ వద్దకు రావాలనడం సరైన విధానం కాదని హితవు పలికారు. భవిష్యత్తులో బాధిత కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ శవానికి లేఅవుట్లో దహన సంస్కారాలు చేస్తామని హెచ్చరించారు. ఈ బెంగతో ఎవరికి ఏమైనా అయితే లేఅవుట్ యజమాని, ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ కేతా శ్రీను, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కోసూరి వాసు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ సాంబత్తుల చంటి, ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకట రమణ తదితరులు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు వేసవి సురక్షిత ఉపకరణలు అందజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 28 :**అనంతపురం జిల్లాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసుల కోసం అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమం తీసుకుంది అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ చొరవతో ట్రాఫిక్ పోలీసులకు వేసవి సురక్షిత ఉపకరణాలను అందజేసే కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి జగదీష్ శ్రీకారం చుట్టారు అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లోసుమారు 100 మంది సిబ్బందికి కూల్ కళ్లద్దాలు, లీటర్ వాటర్ బాటిల్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, క్యాప్, తదితర ఉపకరణలు కల్గిన కిట్లను స్థానిక పోలీసు కన్వెన్సన్ హాలులో పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ పలు సూచనలు చేశారు. మండుటెండలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది సంక్షేమం కూడా ముఖ్యం... వేసవిలో వడదెబ్బకు గురికాకుండా, వేడి బారినకుండా ఈ సురక్షిత ఉపకరణలు దోహదం చేస్తాయని వెల్లడిఎండ వేడిమికి తట్టుకునేలా సిబ్బందికి వేసవి సురక్షిత ఉపకరణలు అందజేయడానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించిన జిల్లా ఎస్పీ జగదీష్ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, కిమ్స్ సవీర ఆసుపత్రి నిర్వాహకులు సురేంద్రరెడ్డి, జోస్ అలుక్కస్ మేనేజర్ అజిష్ మీనన్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ మేనేజర్ రాజేష్, సి.ఐ లు వెంకటేష్ నాయక్, కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, తదితరులు పాల్గొన్నారు

## రంగస్థల చైతన్య పురస్కారాలు అందించిన మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు పులపర్తి, నల్లమిల్లి.



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 28:** భీమవరం నియోజకవర్గం డిఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్స్ లో చైతన్య భారతీ సంగీత నృత్య నాటక పరిషత్, భీమవరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "18వ జాతీయ స్థాయి సాంఘిక నాటికోత్సవములు - 2025" పోటీలలో భాగంగా రంగస్థల చైతన్య పురస్కారాలు అందచేసిన వారిలో టూరిజం శాఖ మంత్రివర్యులు కందుల దుర్గష్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ,మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు,చైతన్య భారతీ సంగీత నృత్య నాటక పరిషత్ సభ్యులు,వివిధ నాటక పరిషత్తుల సమాఖ్య సభ్యులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి సత్యసాయి జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 27:** శ్రీ సత్య సాయి జిల్లాకలేక్టర్ టి ఎస్ చేతన్ కు ధర్మవరం అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆహ్వానించడం జరిగింది. మే 14న ధర్మవరం పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి రావాలని ధర్మవరం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు సత్య సాయి జిల్లా కలెక్టర్ ని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించినాము. అని ధర్మవరం అయ్యప్ప నూతన ఆలయం తరుపున పి జె విజయ్ కుమార్ గురుస్వామి పేర్కొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 28:** దేశ వ్యాప్తంగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న తపాలా ఉద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సూర్య గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు అయిన ఆంధ్ర రాష్ట్ర తపాలా ఉద్యోగుల కార్యవర్గ ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభకు అడ్ హక్ కమిటీ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి 130 మంది ప్రతినిధులు హాజరైన సభలో ఉద్యోగులంతా గత రెండు సంవత్సరాలు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఒక మాజీ యూనియన్ నాయకులు కారణంగా తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాపోయారు. గతంలో కార్యవర్గ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో సక్రమంగా జరిగినప్పటికీ గత నాయకులు కంప్లైంట్లు కోర్టు కేసులు కారణంగా ఉద్యోగులంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రసంగించిన వక్తలంతా వాపోయారు. ఏలూరు డివిజనల్ కార్యదర్శి ఎస్ కే బాజీ మాట్లాడుతూ ఒక డివిజనల్ కార్యదర్శి ఎన్నిక సక్రమంగా జరిగిందని రిజిస్టర్లో సంతకం పెట్టి, అనంతరం సక్రమంగా జరగలేదని కోర్టు మెట్లు ఎక్కాడని ఆక్షేపించారు. ఇటువంటి నాయకులు మన సంఘానికి ఉండటం దౌర్భాగ్యం అని విమర్శించారు. రాష్ట్రం నలుమూలల నుండి 130 మంది ప్రతినిధులు హాజరవడం విశేషమన్నారు. ఈ సభకు చిత్తూరు నుండి శ్రీకాకుళం జిల్లాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎస్వీవి మునేశ్వరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 231 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం
- కిషోర్ వికాసం గోడపత్రికను ఆవిష్కరించిన
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఏప్రిల్ 21:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజల నుంచిప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని PGRS అమలలో భాగంగా PGRS సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 231అర్జీలను స్వీకరించారు. లిజిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు HODS నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి. నెలాఖరు నాటికి 100% లక్ష్యాన్ని సాధించాలని అధికారులు ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. రెవెన్యూ, సర్వే ,పోలీస్, పంచాయత్ రాజ్ మరియు APSPDCL విభాగాలు అత్యధిక గ్రీవెన్స్బిపెండింగ్లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు వారిచ్చిన హామీలు ఎన్ని పూర్తి చేసాము. సాధ్యమైతే జిల్లా పరిధిలో సమస్యను పరిష్కరించండి లేకపోతే రిమార్క్లను ప్రస్తావించి నివేదికను సమర్పించండి. ప్రతి శుక్రవారం జిల్లా ప్రణాళిక అధికారి, మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు తో, వివిధ శాఖలకు సంబంధించిన నెలసరి ప్రగతి నివేదికల పైన, పిజిఆర్ఎస్ లో వచ్చిన వినితలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాలు నిర్వహించి. సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు రివ్యు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎపిడి నరసయ్య పట్టు పరిశ్రమ శాఖ జిఎం నాగరాజు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యుత్తమ పాలసీగా

# ఎపి డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ పాలసీ తయారు చేస్తాము :






- ఎంపి కేశినేని శివనాథ్
- విజయవాడలో మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ సెమినార్
- సలహాలు సూచనలు అందించిన పారిశ్రామికవేత్తలు

**అంకుశం ప్రతినిధి విజయవాడ : ఏప్రిల్ 28:** రాష్ట్రంలోని డిపెన్స్ అండ్ ఏరోస్పేస్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక. ఆ విధంగా పాలసీ రూపకల్పనే చేసేందుక అధ్యయం చేస్తున్నాము. ఢిపెన్స్ అండ్ ఏరోస్పేస్ పరిశ్రమలు ఎపికి తీసుకువచ్చి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్పన కోసం సోమవారం హెూటల్ వివాంత సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్, ఐ అండ్ సి అండ్ ఎఫ్.పి సెక్రటరీ ఎన్.యువరాజ్ , ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎమ్.అభిషిక్త్ కిషోర్ అధికారి, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వీరంతా కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఏపీ పారిశ్రామిక రంగంలో దేశం లోనే అగ్రగామి ఎదగాలని లక్ష్యం గా పెట్టుకుందన్నారు. అందులో భాగంగానే ఎపిలో ఏర్పాటు కాబోయే డిపెన్స్ పరిశ్రమలు దేశంలోనే ముందు వుండే విధంగా డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ రూపకల్పన అత్యుత్తమ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మనకు వున్న సముద్ర తీరం బాగా ఉపయోగపడుతుంది.

రాష్ట్రానికి సలహాదారులు గా ఉన్న డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహాదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్ ల అనుభవం రాష్ట్రంలో డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ పరిశ్రమల అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు.

ఈ సెమినార్ లో గోవా షిప్ యార్డ్ హిందూస్థాన్ షిప్ యార్డ్ , హెచ్.ఎ.ఎల్ రక్షణ రంగానికి సంబంధించిన ప్రతినిధులు హైదరాబాద్ లో వున్న డిపెన్స్ కి పనిచేసి ప్రైవేట్ ఆర్గనైజేషన్స్, విజయవాడ, వైజాగ్ నుంచి ఇండస్ట్రీయలిస్టులు పాల్గొన్నారు.వీరంతా సెమినార్ లో పాల్గొని పాలసీ తయారు విషయంలో సలహాలు సూచనలు అందించారు.

## కేఎస్ఎన్ కళాశాలను

## తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

తాగునీటి సమస్యపై వెంటనే స్పందన..కుకింగ్ రూమ్ లో అపరిశుభ్రతపై ఆగ్రహం





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 28:** అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటన మీద విచారణ జరుగుతోందని ఇందులో బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతి గృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్ లో 20 మంది వరకు విద్యార్థులు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల సడన్ విజిట్స్ ఉంటాయని ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించమని 2014 నుంచి 19 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారని.. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం భాష, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, జనసేన నగర కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణస్వామి, జస్వంత్ వ్యాస్, సికిందర్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలి

- జిల్లాలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 28:** అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ప్రజల నుంచిప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీదారులకు సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 445 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని అర్జీదారులకు సూచించారు. ఆ స్లిప్పుల ద్వారానే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పశువులకు నీటి తొట్టెలను కూడా జిల్లాలో ఏర్పాటు చేయాల్సిందిగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంనకు సంబంధించి జిల్లా అధికారులకు లాగిన్ ఇవ్వడం జరిగిందని, ఆ లాగిన్ ను ఓపెన్ చేసుకొని వారి వారి శాఖలలో జరిగిన కార్యక్రమాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోనే జిల్లా పదకొండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఛత్తీస్ ఘడ్, గుజరాత్, రాజస్థాన్ లలో బాగా నిర్వహిస్తున్నారని, మన జిల్లాలో కూడా ఈ కార్యక్రమాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యాలయ పరిశుభ్రతపై జిల్లా అధికారులు రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ తనిఖీలకు తాను వచ్చినప్పుడు ఆ రిజిస్టర్ ను చూడటం జరుగుతుందన్నారు. చిత్తశుద్ధితో స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం జరగాల్సి ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలు బాగా ఉన్నాయన్నారు. కౌమార బాలికలు, బాల్యవివాహాలు, మహిళా సమస్యలపై మరింత శ్రద్ధతో కార్యక్రమాలను అధికారులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు నూతన

## అసిస్టెంట్ కలెక్టర్ కేటాయింపు

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ను మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ కలెక్టర్
- : అసిస్టెంట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సచిన్ రహర్



**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 28 :** ప్రభుత్వం అనంతపురం జిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ ను కేటాయించింది. ఈ మేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ను నూతన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం నూతన అసిస్టెంట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మను కలిసి పూల మొక్క అందజేశారు. తదనంతరం కలెక్టరేట్ లోని అసిస్టెంట్ కలెక్టర్ ఛాంబర్ లో నూతన అసిస్టెంట్ కలెక్టర్ గా సచిన్ రహర్, ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరించారు. రాజస్థాన్ కు చెందిన సచిన్ రహర్ 2024 ఐ.ఏ.ఎస్ బ్యాచ్ కు చెందినవారు.

# దేవాలయాలుగా పాఠశాలలు ఉన్నాయి

- టాటా సంస్థ సంసిధ్ తో కలిసి పని చేయడం శుభ పరిణామం
- టాటా క్లాస్ ఎడ్జ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- టాటా సంస్థలు విద్యారంగంలోకి రావడం ఆనందంగా ఉందన్న సునీత







**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 28:** పిల్లల విషయంలో తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దేశంలో ప్రముఖంగా ఉన్న టాటా సంస్థ సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూలుతో భాగస్వామ్యం అయిన సందర్భంగా లోగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెరీటల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ , పాఠశాల సీ.ఈ.ఓ ఇందు సానో, అజ్వాస డైరెక్టర్లు చైతన్య సిద్ధార్థ వాసా, గోవిందు తదితరులు పాల్గొన్నారు. లోగో ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రఖ్యాత టాటా సంస్థ విద్య రంగంలోకి అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ తో కలిసి పని చేయడం శుభ పరిణామం అన్నారు. త్వరలోనే ఈ పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను కూడా ఒకసారి పరిశీలిస్తానని ఆమె తెలిపారు. పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలని ఎమ్మెల్యే సునీత వ్యాఖ్యానించారు. ఇక్కడ విద్యార్థులను క్రమశిక్షణగా చూసుకుంటూ తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులు ఎక్కువ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అయితే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని.. వారి గురించి ప్రతినిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని... విదేశాల్లో చదువుకునేందుకు కూడా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 27:** మండల కేంద్రం రామగిరి కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివిన 2006-07 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ బ్యాచ్కు చెందిన విద్యార్థులు వారికి విద్యను బోధించిన అప్పటి గురువులను ఆహ్వానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా గురువులకు శాలువా పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి గురువులతో కరచాలన%శీ% చేసుకుంటూ పరిచయం చేసుకున్నారు తాము చదివిన పాఠశాలకు ఏదో ఒక రూపకంగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో వారు పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు సమావేశ అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి విందు ఆరగించారు తదుపరి సాయంత్రం వరకు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా కాలక్షేపం చేశారు. అనంతరం వారు మేళతాళాలతో గురువులను పాఠశాల వద్ద నుండి గ్రామ చివరి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి వారి గ్రామాలకు సాగనంపారు.

## బోడపాడులో శ్రీ గంగానమ్మ

## తిరునాళ్ల మహోత్సవాలు ప్రారంభం

**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 28:** విజయవాడ రూరల్ మండలం నున్న పంచాయతీ పరిధి బోడపాడులో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ నేతృత్వంలో నిర్మించిన సమరసత శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం తిరునాళ్ల మహోత్సవాలు సోమవారంర ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ మహాలక్ష్మీ, మహా సరస్వతి, మహాకాళి స్వరూపిణి అయిన శ్రీ గంగానమ్మ అమ్మవారు బోడపాడులో స్వయంభుగా వెలిశారు. దీంతో ఏటా మూడు రోజులపాటు తిరునాళ్ల మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే తొలి రోజైన సోమవారం ఉదయం అమ్మవారి సుప్రభాతం, ఆలయశుద్ధి, నిత్యార్చన, గణపతి పూజ, పుణ్యాహవాచన, అఖండ దీపారాధన, కలశస్థాపన, అంకురార్పణ పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలతో మాను పూజ, పసుపు కుంకుమ సమర్పణ అనంతరం శ్రీ గంగానమ్మ అమ్మవారు ఆలయ ప్రవేశం చేశారు. మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా తొలి రోజున ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాల్ స్వామి నేతృత్వంలో అష్టోత్తర శత కలశాభిషేకం (108 కలశాలతో) పంచామృత అభిషేకం, అలంకరణ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలార్చన, సహస్రనామార్చన, చతుర్వేదపారాయణ, పంచహారతులు, తీర్థప్రసాద వినయోగం, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గంగానమ్మ అమ్మవారి తిరునాళ్లకు నున్న, బోడపాడుతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.